క్లుప్తంగా

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో మాజీ సర్పంచ్ చిలుక కిష్టయ్య స్మారకార్థం నిర్వహిస్తున్న ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. టోర్నమెంట్‌లో 30 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. విశ్రాంత ఎంఈవో గుండోజి దేవేందర్, చింత హన్మంతు, మాజీ ఉప సర్పంచ్ సుంకెట బుచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణానికి భూమిపూజ



బాల్కొండ: మండలంలోని బోదపల్లి గ్రామంలో గురువారం వైస్ ఎంపీపీ శ్రీకాంత్, సర్పంచ్ రవిలు సీసీ డ్రెయినేజీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. పీఆర్ ఏఈఈ షరీఫ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సమస్యలపై సర్వే



బోధన్: పట్టణ పొదుపు మహిళా సంఘాల్లో సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించామని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) పట్టణ అధ్యక్షురాలు నాగమణి తెలిపారు. పట్టణంలోని తట్టికోట, నాయిబ్రాహ్మణగల్లీ, పాన్‌గల్లీ రాకాసీపేట్ కాలనీల పొదుపు మహిళా సంఘాల ప్రతినిధులతో గురువారం ఆమె సమావేశం నిర్వహించారు. పావలావడ్డీ, అభయ హస్తం అమలు తీరుపై చర్చించినట్లు ఆమె తెలిపారు. సంఘం ప్రతినిధులు, ఆయా సంఘాల సభ్యులు బీపాషా, రేహనా, లక్ష్మి, గంగామణి, సత్యమ్మ,శంకుతల, సుజాత, బాగిర్త, సాయమ్మ లు పాల్గొన్నారు.

'బోధన్ జిల్లా' డిమాండ్ న్యాయమైనదే

బోధన్: బోధన్‌ను ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ న్యాయసమ్మతమైనదని మానవ హక్కుల వేదిక (హెచ్ఆర్ఎఫ్ హ్యూమన్ రైట్స్ ఫోరం) రాష్ట్ర ప్రతినిధి, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు అన్నారు. ప్రత్యేక జిల్లా కోసం బోధన్ ప్రజలు ఉద్యమించడంపై హర్షం వ్యక్తం చేశారు. బోధన్‌ను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్‌తో బార్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 18వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి, సభ్యులకు సంఘీభావం తెలిపారు. న్యాయవాదులు నాయక్ సాయిలు, పల్లె శంకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదువుకోవాలని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్ అన్నారు. నగరంలోని గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్ర ఆయుధమన్నారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

నిజామాబాద్ సిటీ: నుడా(నిజామాబాద్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ) ద్వారా నుడా పరిధిలో గల ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు, సుందరీకరణ పనులు చేపడుతామని నుడా చైర్మన్ సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో గురువారం టీఎస్ బీపాస్, టీఎస్ ఐపాస్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరానికి దీటుగా నుడా గ్రామాలలో సామాజిక మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. డీపీవో జయసుధ, నుడా సీపీవో శ్యామ్‌కుమార్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, జీపీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

టీఎల్ఎం మేళా ఎంతో ప్రయోజనకరం

- జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు
- నవీపేటలో బోధనోపకరణాల ప్రదర్శన



నవీపేటలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నవీపేట: ఉపాధ్యాయులు బోధనోపకరణాలను రూపొందించి, ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళా ఎంతో ప్రయోజనకరమని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యాబోధనలో నూతన ఒరవడికి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ మేళాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. డీఈవో దుర్గాప్రసాద్, ఎంపీడీవో సాజిద్‌అలీ, సర్పంచ్ ఏటీఎస్ శ్రీనివాస్, టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సృజనాత్మకతకు 'తొలిమెట్టు'

కమ్మర్‌పల్లి: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తొలిమెట్టు' కార్యక్రమం ఎంతోగానో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి నర్ర రామారావు అన్నారు. మండలంలోని చౌట్‌పల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. మేళాలో భిన్నమైన పద్ధతుల్లో బోధనా తీరుకు సంబంధించి పలు అంశాలను ఉపాధ్యాయులు ప్రదర్శించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శనలకు మెరిట్ సర్టిఫికేట్‌లు అందజేశారు. ఎంఈఓ ఆంధ్రయ్య, హెచ్ఎం కనక గంగాధర్, ఎస్ఎంసీ చైర్మన్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

వర్ని మండల కేంద్రంలో..

వర్ని: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ మేక శ్రీలక్ష్మీ వీర్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు సులువైన మార్గంలో అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంఈవో శాంతకుమారి, మండల ఉపాధ్యక్షుడు బాలరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ మండల కేంద్రంలో..

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎల్ఎం మేళాను ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ ప్రారంభించారు. సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, నోడల్ అధికారి మనోహర్, పరిశీలకులు బోయిడా నర్సయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.







వర్నిలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీలక్ష్మి.. ముప్కాల్‌లో బోధనోపకరణాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు.. కమ్మర్‌పల్లిలో సర్టిఫికెట్స్ అందజేస్తున్న అధికారులు

వర్చువల్ సమావేశాన్ని జయప్రదం చేయండి



పెర్కిట్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు..



బోధన్‌లో మాట్లాడుతున్న బీజేపీ నేత ప్రకాష్‌రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): ఈ నెల 7న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిర్వహించే వర్చువల్ సమావేశాన్ని బీజేపీ నాయకులు విజయవంతం చేయాలని ఆర్మూర్ అసెంబ్లీ పాలక్ అప్పాల గణేష్ పిలుపునిచ్చారు. పెర్కిట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపు ఉదయం 10 గంటలకు పెర్కిట్ ఎమ్మార్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో వర్చువల్ సమావేవం ఉంటుందని తెలిపారు. పార్టీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహ రెడ్డి, జెస్సు అనిల్, శ్రీనివాస్ రెడ్డి, కంచెట్టి గంగాధర్, పోల్కం వేణు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో..

బోధన్: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో ఈ నెల 7న జరుగనున్న బూత్ మహా సమ్మేళనం వర్చువల్ సమావేశానికి సంబంధించి గురువారం పట్టణంలో పార్టీ నియోజకవర్గ నాయకుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. పట్టణ శివారులోని రవి గార్డెన్‌లో శనివారం ఉదయం 10 గంటలకు మహా సమ్మేళనం వర్చువల్‌గా ప్రారంభంకానున్నట్లు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మి నర్సయ్య, నియోజకవర్గ పాలక్ మల్లారెడ్డి, ప్రభారీ నందరెడ్డి, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

'ప్రకృతి వనాల' కోసం స్థలాలను గుర్తించండి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో

కోటగిరి: కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాలకు కలిపి మంజూరైన 3 మినీ బృహత్ పల్లె ప్రకతి వనాల ఏర్పాటు కోసం 5 ఎకరాల విస్తీర్ణంతో కూడిన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జెడ్పీ సీఈవో గోవింద్ నాయక్ హెచ్చరించారు. కోటగిరిలో ఉమ్మడి మండలాల పంచాయతీ కార్యదర్శులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. గోవింద్ నాయక్ మాట్లాడుతూ.. మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. మన ఊరు – మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎండీవో మారుతి, ఏపీవో రమణ, టెక్నికల్ అసిస్టెంట్లు మహేష్, రాజేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది



నగరంలో పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద పార్టీ నాయకులు గురువారం అర్సపల్లి ఆర్వోబీకి రూ.127.50కోట్లు మంజూరు చేసినందుకు పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సేతు బంధన్ పథకం కింద ఆర్వోబీ నిర్మాణానికి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ, ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ అర్వింద్ ధర్మపురికి కృతజ్ఞతలు తెలియజేశారు. కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి దాచుకోవడం, దోచుకోవడం కోసమే పనిచేస్తుందన్నారు. యకులు, కార్పొరేటర్లు స్రవంతిరెడ్డి, లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, స్వామి యాదవ్, భరత్ భూషణ్, సుక్క మధు, వినోద్‌రెడ్డి, పోలీస్ శ్రీనివాస్, గిరిబాబు, లక్ష్మణ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ నిర్మాణ పనుల పరిశీలన



రుద్రూర్: మండల కేంద్రంలో నిర్మిస్తున్న మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను గురువారం జెడ్పీటీసీ నరోజి గంగారాం పరిశీలించారు. కాంప్లెక్స్ నిర్మాణానికి తొలుత రూ.కోటి మంజూరు కాగా, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మరో రూ.30లక్షలు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రం నుండి బొప్పాపూర్ మీదుగా భవానిపేట్ వరకు రోడ్డు వెడల్పు పనులకు రూ. 11 కోట్లు మంజూరు చేశారని స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ లాల్ మొహమ్మద్ ఉన్నారు.

నిబంధనలు పాటించని బడులపై చర్యలు తీసుకోవాలి



వర్ని: నిబంధనలు పాటించని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ వర్ని మండల అధ్యక్షుడు ప్రవీణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు రాకేష్, సాయి, కిరణ్, విజయ్, సంజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి



బాల్కొండ: హిందూవుల మనోభావాలు దెబ్బతీసేల దేవీదేవతలను దూషిస్తున్న బైరి నరేష్, రెంజర్ల రాజేశ్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్య వైశ్య సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హిందూవుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఆ ఇద్దరిపై వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణ, గోపినాథ్, విక్రం, సభ్యులు పాల్గొన్నారు.

దళిత కుటుంబాలందరికీ దళితబంధు

- ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి
- పట్టణంలో కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన



కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్ : నియోజకవర్గం పరిధిలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందేలా చూస్తామని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పెర్కిట్ శివారులో నిర్మిస్తున్న అంబేడ్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి రోజున కమ్యూనిటీ హాల్‌లో మొదటి వివాహం చేసి ప్రారంభించేలా పనులు నిర్వహించాలని సూచించారు. భవన నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

నాట్య సౌరభానికి ఆహ్వానం..

పెర్కిట్‌లో గల సిటీ గార్డెన్‌లో ఈ నెల 10న తపస్వి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాట్య తపస్వి నాట్య సౌరభం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి సంస్థ వ్యవస్థాపకులు దిలీప్‌రెడ్డి, గంగాధర్, సరోజ సుధీర్ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ సొసైటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను గురువారం పట్టణంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. సొసైటీ చైర్మన్ కళ్లెం భోజారెడ్డి, వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ ఆర్మూర్ ఇన్‌చార్జి గణేష్

మాక్లూర్: పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త అధికారమే లక్ష్యంగా పని చేయాలని బీజేపీ ఆర్మూర్ ఇన్‌చార్జి అప్పల గణేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం పార్టీ మండల అధ్యక్షుడు కాలగడ్డ వినోద్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమన్నారు. ఎన్నికలు ఏ సమయంలో వచ్చిన సిద్ధంగా ఉండాలని, ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేశారు. ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలేపు రాజు, జిల్లా నాయకులు నరసింహ్మారెడ్డి, రాజేశ్వర్, గంగారెడ్డి, హన్మంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావు సేవలు మరువలేనివి





ఆర్మూర్‌లో మాట్లాడుతున్న దేవారాం.. నందిపేటలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్: అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బారావు సేవలు మరువలేనివని పీడీఎస్‌యూ, పీవైఎల్, పీవోడబ్ల్యూ, అరుణోదయ ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో గురువారం ఆయా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుబ్బారావుకు సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుడు దేవారాం, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ మాట్లాడుతూ.. పేదల పక్షాన సుబ్బారావు తన పాటను, తన కలాన్ని, గలాన్ని, విప్పాదరన్నారు. ఆయన గుండెపోటుతో మరణించడంతో గొప్ప నాయకుడిని కోల్పోయామన్నారు. ప్రజపంథా, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ..

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో గురువారం ప్రజా కళాకారుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు సుబ్బారావు సంస్మరణ సభ వాల్‌పోస్టర్లను సమాఖ్య నాయకులు ఆవిష్కరించారు. ఖమ్మం జిల్లా తెట్టెలపాడు గ్రామంలో జనవరి 11న జరిగే సంతాప సభను విజయవంతం చేయాలని వారు కోరారు. నాయకులు గంగాధర్, సాయరెడ్డి, దేవయ్య, సిద్దరాములు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) క్యాలెండర్‌ను ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఆర్మూర్ మండల కన్వీనర్ ఆనంద్, కో కన్వీనర్ మణికంఠ పాల్గొన్నారు

తపస్ ఆధ్వర్యంలో..



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) క్యాలెండర్‌ను సెక్టోరియల్ అధికారి నర్రా రామారావు, ఎంఈఓ ఆంధ్రయ్య ఆవిష్కరించారు. హెచ్ఎం గంగాధర్, తపస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆవిర్భావ దినోత్సవం



రుద్రూర్: మండల కేంద్రంలో గురువారం పతంజలి భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ 28వ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించారు. రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు విశ్వనాథ్ మహాజన్ మాట్లాడుతూ.. యజ్ఞము, యోగా, ఆయుర్వేదము ఆవశ్యకత వివరించారు. ట్రస్ట్ రుద్రూర్ అధ్యక్షులు పుట్టి శ్రీనివాస్ , యువభారత్ సతీష్ గౌడ్ ,మహిళా పతంజలి అధ్యక్షురాలు ఇందూర్ జ్యోతి పవన్,యజ్ఞ ప్రభారి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేయాలి



బాల్కొండ: నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు వెంటనే పూర్తిచేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలోని నర్సరీని ఎంపీడీవో గురువారం పరిశీలించారు. మొక్కల కోసం విత్తనాలను విత్తాలని సిబ్బందికి సూచించారు. లక్ష్యం మేరా మొక్కలను పెంచాలన్నారు. అనంతరం వైకుంఠ ధామం, డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఎంపీవో సాయిలు, సర్పంచ్ ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకుడు కమాలకర్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఎంపిక



మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మహికో సంస్థ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన శశి, అఫ్రోజ్ షేక్ అహ్మద్‌లును కళాశాల చైర్మన్ నరెందర్‌రెడ్డి, సెక్రటరీ అమృతలతలు అభినందించారు.

రేపు క్రిప్టోగ్రఫీపై వర్క్‌షాప్

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 7, 8 తేదీల్లో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రిప్టోగ్రఫీపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల అల్జాపూర్ దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డీఆర్‌డీవో శాస్త్రవేత్త ఇండీవర్ గుప్తా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

యాదాద్రికి తరలిన విద్యుత్ సంఘ ఉద్యోగులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ డివిజన్ బీసీ విద్యుత్ ఉద్యోగులు గురువారం 2023 డైరీ ఆవిష్కరణకు యాదాద్రికి బయలుదేరారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

టీచర్‌పై దాడి సరికాదు..

బోధన్: కోటగిరి మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై సంఘ్ పరివార్ సంస్థల నాయకుల దాడి సరికాదని తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు గంగాధర్‌అప్పా, యేశాల గంగాధర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో వారు మాట్లాడారు. దాడి పాల్పడిన వ్యక్తులు టీచర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు.

నియామకం

నిజామాబాద్‌నాగారం: త్వరలో జరుగనున్న జాతీయస్థాయి సైక్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు మేనేజర్‌గా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి భూలోకం విజయకాంత్ రావును రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు మల్లరెడ్డి, కె దత్తాత్రేయ నియమించారు. గురువారం జిల్లా అధ్యక్షు డు జీవీ కృపాకర్ రెడ్డి, ఒలింపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శి ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య ఆయనను అభినందించారు.

సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణికి సన్మానం



ఎడపల్లి(బోధన్): మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన అండర్-12 సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి దయ్యాల లిఖిత ప్రపంచ స్థాయిలో బెస్ట్ ప్లేయర్‌గా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా గురువారం సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్‌లు లిఖితను సన్మానించారు. ఎంపీటీసీ పద్మ, ఎంపీటీసీ బాబా,ఏడీఈ లక్ష్మన్‌నాయక్ పాల్గొన్నారు.